విద్య, వైద్యం అభివృద్ధికి నిధులివ్వండి

శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా సంజయ్ కల్వకుంట్ల

- శాసనసభలో కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, మార్చి24: తన నియోజకవర్గంలో విద్య, వైద్య అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుట్ల శాసన సభ్యుడు డా సంజయ్ కల్వకుంట్ల ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం శాసనసభలో జీరో అవర్‌లో నియోజకవర్గంలో ప్రభుత్వ దవాఖానలు, పాఠశాలల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మెట్‌పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, మిగతా నిధులు విడుదల చేసి భవన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని కోరారు. మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో గల ప్రభుత్వ దవాఖానల భవన నిర్మాణ పనులు కూడా నిధులు ఆగిపోయాయని, ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తున్నా, అయినా నిధులు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిధులు విడుదల చేసి దవాఖాన భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో సమీకృత మార్కెట్ నిర్మాణం పనులు దాదాపు 80శాతం పూర్తయ్యాయని, నిధులు విడుదల చేసి, మిగతా పనులు పూర్తి చేయాలన్నారు. ఉర్దూ మీడియంలో ఖాళీగా ఉన్న 59లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, కోరుట్ల రెవెన్యూ శివారులో తమ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల కోసం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించామని, వాటిని జర్నలిస్టులకు కేటాయించాలని రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు.

పసుపు ధర @ ₹13,001

మెట్‌పల్లి, మార్చి24: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం పసుపు కొమ్ము(కాడి) రకానికి క్వింటాల్‌కు గరిష్టంగా ₹13,001, కనిష్టంగా ₹8,889 , పసుపు మండ(గోళ) గరిష్టంగా ₹12,888, కనిష్టంగా రూ.9,006, పసుపు చూర గరిష్టంగా ₹11,511, కనిష్టంగా ₹7,979చొప్పున ధర పలికింది. ఈ రోజు 1,219 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశామని, ఇప్పటి వరకు మార్కెట్‌లో 32,633క్వింటాళ్ల పసుపు కొన్నామని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. కాగా, ఈ సీజన్‌లో మార్కెట్‌లో క్వింటాల్‌కు ₹13,001 ధర పలుకడం మొదటిసారి. మూడు రోజులుగా పసుపు ధర కొంత మేర పుంజుకున్నాయి.

పలు గ్రామాల్లో పాలం బాట

మేడిపల్లి, మార్చి 24: భీమారం మండలం గోవిందారం, దేశాయిపేట గ్రామాల్లో సోమవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. కోరుట్ల రూరల్ ఏడీఈ బొప్పరాతి రఘుపతి పొలంబాట కార్యక్రమంలో పాల్గొని, రైతులతో మాట్లాడారు. వ్యవసాయ బావుల మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ స్టాటర్లు, బాక్స్‌లు వాడాలని సూచించారు. కరెంట్, వ్యవసాయ క్షేత్రంలో ఏమైనా సమస్యలు, సందేహాలుంటే విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఇక్కడ మన్నెగూడెం ఏఈ (ఓపీ) బీ అశోక్, విద్యుత్‌శాఖ సిబ్బంది ఉన్నారు.

'ధరణి' సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జగిత్యాల, మార్చి 24: ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు, అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు.

ఆర్థిక సాయం

మేడిపల్లి, మార్చి24: భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన వడ్డెర పోశాలు టీబీ వ్యాధితో ఈ నెల 22న మృతి చెందాడు. గతంలోనే పోశాలు భార్య మృతి చెందింది. వీరి ముగ్గురు పిల్లలకు జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వోద్ది నేని హరిచరణ్‌రావు సోమవారం ₹5వేల ఆర్థిక సాయం అందించారు. దాతలు ముందుకువచ్చి కార్మూరి శేఖర్ (9676274573) ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా ఆర్థిక సాయం అందించాలన్నారు.

అవగాహన సదస్సు

జగిత్యాల, మార్చి 24: స్థానిక ఎన్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో ప్రత్యేకంగా బ్యాంకింగ్ రంగంలో ఉన్న ఉద్యోగావకాశాలపై శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ నంద్యాల ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐబీపీఎస్, ఎస్సైస్సీ, సీజీఎల్, సీహెచ్ఎస్ఎల్, ఎమ్టిఎస్, రైల్వేస్, స్టేట్ గవర్నమెంట్ నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల అవుతాయి.. అందులో సిలబస్‌తోపాటు మోడల్ పేపర్స్ గురించి కోచింగ్ సెంటర్, చైర్మన్ డాక్టర్ పీ దత్తగిరిరెడ్డి వివరించారు. ఎన్ఎస్సీ డిగ్రీ కళాశాల, కోచింగ్ సెంటర్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందించారు. ఇక్కడ కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ గోపు మునీందర్‌రెడ్డి, కస్తూరి మల్లికార్జున్, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

కొడిమ్యాల: కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో కొడిమ్యాల రైతులు

మల్లాపూర్: పోలీస్‌స్టేషన్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

- రైతు ఐక్యవేదిక నాయకుల డిమాండ్
- అసెంబ్లీకి ముట్టడికి వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు
- కంచన్‌బాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు
- రుణమాఫీ చేసేదాకా పోరాటం చేస్తామని రైతుల వెల్లడి

కథలాపూర్: పోలీసుల అదుపులో మండల రైతు ఐక్యవేదిక నాయకులు

కథలాపూర్/కొడిమ్యాల, మార్చి 24: అర్హులందరికీ ₹2లక్షల రుణాలు మాఫీ చేయలని కోరుతూ జగిత్యాల రైతు ఐక్యవేదిక పిలుపు మేరకు సోమవారం జగిత్యాల జిల్లా నుంచి రైతులు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరారు. ఫ్లకార్డులు పట్టుకొని రైతు రుణమాఫీ చేయాలని, రైతుబంధు నిధులు చేయడాలని డిమాండ్ చేస్తూ హైదరబాద్‌కు బయలుదేరారు. కథలాపూర్, మేడిపల్లి మండలాల రైతులను పోలీసులు వారిని అడ్డుకొని కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కొడిమ్యాల నుంచి రైతులు ఏలేటి నర్సింహారెడ్డి, నారాయణ, అక్కెనపల్లి నరేశ్, రాచకొండ చంద్రమోహన్, కథలాపూర్ నుంచి రైతు ఐక్యవేదిక జిల్లా నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, పుర్కుటపు సంతోష్‌రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, ముస్కు పవన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రైతు ఐక్యవేదిక నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని కథలాపూర్ మండల రైతు సంఘం నేత గడ్డం భూమారెడ్డి మండిపడ్డారు. సోమవారం కథలాపూర్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేసి, పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

జగిత్యాల టౌన్/జగిత్యాల రూరల్, మార్చి 24: అక్రమ అరెస్టులకు భయపడేది లేదని రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లిన రైతు నాయకులను హైదరాబాద్‌లో ఆదివారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేసి కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ, అధికారం కోసం బూటకపు హామీలు ఇచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో జాప్యాన్ని ప్రశ్నిస్తే అర్ధరాత్రి పోలీసులను పంపి అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. రైతులు ఏమైనా తీవ్రవాదులు అనుకుంటున్నారా.. ఇదేనా ప్రజాస్వామ్య పాలన? రైతు సంక్షేమ పాలన? అని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా ₹2లక్షల రుణమాఫీ అమలు చేయలేమని చేతులెత్తేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి రైతులు అసెంబ్లీ వెళ్తారని భయంతో ముందస్తు అరెస్ట్ చేయడం మంచిదా అని ప్రశ్నించారు. తక్షణమే షరతులు లేకుండా రుణమాఫీ, రైతు భరోసా నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొట్టాల మోహన్‌రెడ్డి, బద్దం మహేందర్‌రెడ్డి, ఏలేటి నర్సింహారెడ్డి, బద్దం రాజేశ్వర్, రాచకొండ చందు, తక్కలపల్లి నరేశ్, ముస్కు పవన్, పూడూగుటపు సంతోష్‌రెడ్డి, రాచర్ల చిన్న మల్లయ్య, ఏలేటి రాజేశ్వర్‌రెడ్డి, సుర కంటి రాజేందర్, ఎలాల రాజారెడ్డి పాల్గొన్నారు.

మాఫీ అయ్యేదాకా పోరాటం

మల్లాపూర్, మార్చి 24: రైతులందరికీ ₹2లక్షల రుణమాఫీ అయ్యేవరకు తమ పోరాటం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులను సోమవారం స్థానిక ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బద్దం అంజిరెడ్డి, రైతు ఐక్యవేదిక మండలాధ్యక్షుడు డబ్బు రమేశ్‌రెడ్డి, ఆర్‌బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, నాయకులు బిట్ల నరేశ్, నల్ల రాజేశ్వర్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, దామెర నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 24: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు.

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్లు

ధర్మపురి/కోరుట్ల, మార్చి 24: ధర్మపురి మున్సిపల్ కమిషనర్‌గా కల్లేడ రాజశేఖర్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా అల్లె మారుతీ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్లలో మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులతో కమిషనర్ సమావేశమై ఎల్ఆర్ఎస్, ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్షించారు. ఇన్‌చార్జి కమిషనర్‌గా ప్రస్తుతం పని చేస్తున్న రామకృష్ణ కోరుట్ల ఎంపీడీవోగా కొనసాగనున్నారు. ఇక్కడ ఎంపీడీవో రామ్మకృష్ణ, డీఈఈ సురేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, టీపీవో ప్రవీణ్, టీపీఎస్ రమ్య, ఉద్యోగులు ఉన్నారు.

ఫిజికల్ డైరెక్టర్‌కు ఉగాది పురస్కారం

కొడిమ్యాల, మార్చి 24: మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాజమల్లయ్యకు హుస్నాబాద్‌లో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్వనామ సంవత్సర ఉగాది పురస్కారం (2025) అందజేశారు. విద్యా సామాజిక సేవలో అందించిన ఉత్తమ సేవలకు సినీనటులు ఆర్ఎస్ నంద, సీతామహాలక్ష్మి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల

వెల్గటూర్, మార్చి 24: ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మ రాము, రాజారాంపల్లికి చెందిన ద్యావనపల్లి ప్రభాకర్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించారు. అనంతరం వెల్గటూర్ మండలం ముత్తునూర్‌లో సంగ రమేశ్ తల్లి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇక్కడ పార్టీ మండలాల అధ్యక్షులు సగన్, రాంచంద్రం, మాజీ సర్పంచులు మారం జలేందర్‌రెడ్డి, బిడారి తిరుపతి, రామిల్ల సనిల్, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, నాయకులు కుమార్, పెద్దూరి భరత్, గుండ జగదీశ్, రంగు తిరుపతి, చుంచు మల్లేశ్, మేరుగు జానీ, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

కోరుట్ల, మార్చి 24: ఇద్దరు గంజాయిని విక్రేతలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 2కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు మెట్‌పల్లి డీఎస్పీ రాములు తెలిపారు. కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన వివరాలు వెల్లడించారు. మెట్‌పల్లికి చెందిన గోల్కొండ హరీశ్, బొల్లంపల్లి అభిషేక్ ఒడిశాకు చెందిన దీపక్ వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు జిల్లాలో విక్రయిస్తున్నారని తెలిపారు. మేడిపల్లిలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా తప్పించుకున్నారు. వెంబడించి కట్టకుంట రోడ్డు సమీపంలో పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 2.2కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని, పరారీలో ఉన్న మరో నిందితుడు దీపక్ అలియాస్ సూరజ్‌ను త్వరలో పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, మేడిపల్లి ఎస్ఐ శ్యామ్‌రాజ్, సిబ్బందికి నగదు బహుమతి అందజేసి అభినందనలు తెలిపారు. సమావేశంలో కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐలు శ్రీకాంత్, శ్యామ్‌రాజ్ పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదంపై హర్షం

మెట్‌పల్లి, మార్చి24: బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లుకు శాసనసభలో ఆమోదం లభించడంపై బీసీ సంక్షేమం సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం వారు మెట్‌పల్లిలో మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన అందె మారుతి బాపూజీని సత్కరించారు. ఇక్కడ నాయకులు బొమ్మెల శంకర్, వెంకటేశ్వర్లు, సురేశ్, అంజయ్య, ప్రతాప్, శ్రీకాంత్, గణేశ్, నాగరాజు, భోజన్న, నందకిశోర్ ఉన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

జగిత్యాల, మార్చి 24: జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ జ్యోతి, నిహారిక, దివ్య, మల్లీశ్వరి, మైథిలి, ఫిరోజ్, శిరీష ఉన్నారు.

96శాతం ఇంటి పన్ను వసూళ్లు

పెగడపల్లి, మార్చి24: మండలంలో సోమవారం వరకు 96శాతం ఇంటి పన్ను వసూలైనట్లు మండల పంచాయతీ అధికారి మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 23 గ్రామాలకు సంబంధించి ₹42.67లక్షల ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యం కాగా, ఇప్పటివరకు ₹41లక్షలు వసూలైనట్లు చెప్పారు. ల్యాగలమర్రి, రామబద్దునిపల్లి, రాజరాంపల్లి గ్రామాల్లో వందశాతం, దేవికొండ, దోమలకుంట, ఏడుమోటలపల్లిలో 99శాతం, నామాపూర్, నందగిరి, సుద్దపల్లిలో 98శాతం పన్నులు వసూలైనట్లు తెలిపారు. మిగతా అన్ని గ్రామాల్లో 90శాతం పైగా పన్నుల వసూళ్లు కాగా, నెలాఖరులోగా వంద శాతం వసూళ్లు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

ఇసుక అందించాలని ఫిర్యాదు

సారంగాపూర్, మార్చి 24: నాయకపుగూడెంలో ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కరువైందని మండల కేంద్రానికి చెందిన కాలగిని మధుసూదన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్ ద్వారా సోమవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. సెలవు రోజుల్లో కూడా ధర్మపురి, బీర్‌పూర్ మండలాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల టవర్ సర్కిల్, మార్చి 24: కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలోని ప్రైవేట్ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత రిజిస్ట్రర్ పరీక్షల నియంత్రణ అధికారికి శాతవాహన యూనివర్సిటీ, ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (సుప్మా) ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సుప్మా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేశ్, రాష్ట్ర కార్యదర్శి యాదా రామకృష్ణ, ముసిపట్ల రాజేందర్, తదితరులు ఉన్నారు.

కాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల, మార్చి 24: ఈజీఎస్ రాష్ట్ర సీవో, ఏఏ అసోసియేషన్ కాలెండర్‌ను డీఆర్‌డీవో రఘువరణ్ సోమవారం ఆవిష్కరించారు. ఇక్కడ అదనపు డీఆర్‌డీవో మదన్‌మోహన్, టీజీ ఆర్‌డీ సీవో, ఏఏ తెలంగాణ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్, జిల్లా అధ్యక్షుడు కొటిరెడ్డి, భాను, చంద్రశేఖర్, రమ్య, సరిత, రాజేందర్, రజినీ, అంజనీప్రసాద్, మాధవి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

సత్వరమే పరిష్కారం చూపాలి

- కలెక్టర్ బీ సత్యప్రసాద్
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్, మార్చి 24: ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి క్షేత్ర స్థాయిలో సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ బీ సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కాగా, ప్రజావాణికి మొత్తం 32ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హకీమ్, ఆయా జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తదితరులు ఉన్నారు.

ఇసుక రీచ్‌ను వెంటనే రద్దు చేయాలి

మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ పెద్దవాగులో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను రద్దు చేయాలని సోమవారం గ్రామస్తులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఇసుక రీచ్ ఏర్పాటుతో తాగు, సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. తమ గ్రామానికి రాళ్ల వాగు నుంచి నీరు రావడం లేదన్నారు. వరద కాలువ ఉన్నా తమకు ఎలాంటి ప్రయోజనం లేదని, గ్రామంలోని 300ఎకరాల వరి పంట సాగునీరు లేక ఎండిపోయిందన్నారు.

వెంటనే రుణమాఫీ చేయాలి

ప్రభుత్వం అర్హులందరికీ ₹2లక్షల రుణమాఫీ చేయాలని మల్లాపూర్ మండలం మొగిలిపేట రైతులు కోరారు. ₹2లక్షల లోపు రుణమాఫీ కానీ రైతులు 200 మందికి పైగానే ఉన్నారని, ప్రభుత్వం ₹2లక్షలపైన ఉన్నవారికి రుణమాఫీ వర్తించదని ప్రకటించడంతో ఆయోమయంలో ఉన్నామని తెలిపారు. తమ గ్రామంలో ₹2లక్షల లోపు రుణాలు ఉన్న వంద మంది రైతులకు రుణమాఫీ అయ్యేలా చూడాలని కోరారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల, మార్చి24: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్స్ ఆర్గనైజేషన్ సంఘ భవనంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 70మందికి కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందించారు. 25మంది మోతేబిందు సమస్యతో బాధపడుతుండగా, రేకుర్తిలోని కంటి దవాఖానకు తరలించి ఉచితంగా శస్త్ర చికిత్స చేయించనున్నట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

డిపో మేనేజర్‌గా కల్పన

డీఎం కల్పన

జగిత్యాల, మార్చి 24: జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌గా కే కల్పన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు డిపో ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపో అభివృద్ధికి కృషిచేస్తానని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చూస్తానని డిపో మేనేజర్ కల్పన తెలిపారు. కాగా, ఇది వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన సునీత గద్వాల డిపోకు బదిలీ అయ్యారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

- ఆరోగ్యశాఖ కార్యాలయం ముట్టడికి ఆశ కార్యకర్తల పిలుపు
- అదుపులోకి తీసుకున్న పోలీసులు

జగిత్యాల, మార్చి24: ఉద్యోగ భద్రతతోపాటు ₹18 వేల కనీసం వేతనం, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు ఆరోగ్య కమిషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లాలోని ఆశ కార్యకర్తలు, సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఇందూరి సులోచనను జగిత్యాల పట్టణ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి ముందస్తు అరెస్ట్ చేసి సోమవారం మధ్యాహ్నం వదిలిపెట్టారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయంలో నిరసన చేయడానికి వెళ్లకుండా ఎక్కడిక్కడ అడ్డుకున్నారు. ఇదేం పద్ధతి అంటూ సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ ఇందూరి సులోచన, ఆశ కార్యకర్తలు ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సులోచన, ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం ఆశ కార్యకర్తలకు కనీస వేతనం ₹18వేలకు పెంచాలన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించినందుకు ఆర్థిక భరోసా కింద ₹50లక్షల బీమా సదుపాయం కల్పించాలన్నారు. కార్యకర్తల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఆశ కార్యకర్తలు వసంత, సంధ్య, మంజుల, జలజ, లక్ష్మి, మమత, విజయ, స్వరూప, తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లి సీఐగా అనిల్‌కుమార్

మెట్‌పల్లి, మార్చి 24: మెట్‌పల్లి సీఐగా అనిల్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజల సహకారంతో కృషి చేస్తానని, ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు.

సబ్సిడీ డబ్బులు రికవరీ చేయాలి

మల్లాపూర్, మార్చి 24: రత్నాపూర్ శివారులోని ప్రభుత్వ భూమిలో దేవ మల్లయ్య ఎన్ఎల్ఎం పథకం కింద గొర్రెలను షెడ్‌ను నిర్మించారని, ఈ షెడ్‌కు మంజూరైన సబ్సిడీ డబ్బులను తిరిగి ప్రభుత్వం రికవరీ చేయాలని గ్రామానికి చెందిన చెర్ల సతీశ్ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సత్యప్రసాద్‌కు ఫిర్యాదు చేశాడు. షెడ్‌పై పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. సబ్సిడీ డబ్బులు రికవరీ అయ్యేంత వరకు మరో షెడ్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయవద్దన్నారు.

సభ్యత్వ నమోదు

కోరుట్ల రూరల్, మార్చి 24: నాగులపేటలో యాదవ సంఘం అడ్‌హక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. యాదవుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ అరికంటి సాగర్‌యాదవ్, కల్లూరి దేవయ్యయాదవ్, బర్ల మధుయాదవ్, జాల అంజయ్య, మొండయ్య, మహేశ్‌యాదవ్, రాజలింగంయాదవ్, సంజీవ్‌యాదవ్ ఉన్నారు.

రేషన